
# చేదు నిజం

అయ్యగారి శ్రీనివాసరావు



"ఔనమ్మా! నాన్నిజిమే సెప్తున్నాను. ఆ పెంటమ్మ ఆకలికే సచ్చిపోనాది. బుక్కెడు గెంజి వుంతే ఆ ముసిల్దాయి బతికేదే. అది నేకే అల్లాడుతూ సచ్చిపోనాది" అన్న అచ్చెమ్మ మాటకి సూర్యకుమారి–

"ఆకలితో సచ్చిపోవడమేమిటి? ముసలి వయసుకదా? ఏదో జబ్బుతో చనిపోయిందేమో! సరిగ్గా విన్నావా?" అంది నమ్మకం కలగక.

"నాకు తెల్దేమటమ్మగోరూ! జబ్బేటినేదు. గెంజికినేకే సచ్చిపోనాది." ఖచ్చితంగా చెప్పింది.

"తిండిలేక చచ్చిపోవడమేమిటి! అది పన్లోకెళ్లకపోయినా దాని కూతురు పన్లోకెళ్లి సంపాదిస్తోంది కదా!" అంది. ఆమెకింకా పెంటమ్మ ఆకలితో చచ్చిపోయిందంటే నమ్మకం కలగడంలేదు.

అందుకే అలా రెట్టించి అడిగింది. ఆ మాట విన్న అచ్చెమ్మ కోపంగా—

"దానికేటిగాడుపుట్టుకుందో? బంగారం నాగ పనిసేసుకుని నాలుగు డబ్బులెత్తెచ్చి తల్లికి పెట్టి అదీ తినేది. ఒక్కపాలి ఏటి పట్టుకుందో 'నాను పన్లోకెల్ల'ని, ఇంటికాడే కూకుంది. అల్లమ్మ సెప్పినా, ఎవులెంత సెప్పినా ఆ మొండిదాయి ఇన్నేదు. ఎవులు కడుపులాలు సూసుకోవడానికే సరిపోతున్న ఈ రోజుల్ల ఎవులెన్నాల్లని వెడతారు? ఒకటి రెండు పూటలు ఇరుగమ్మ పొరుగమ్మ ఆ ముసిల్దాని మొకం సూసి గెంజిపోసేరు. ఆ గుంట అది సూస్తా అలాగ కూకుందేగాని కదన్నేదు. వయసున్న గుంటకదా? ఆకలికి ఆగింది. గానీ ముసిలిపేనం ఆకలి కాగనేక పోనాది. సచ్చిపోనాది." అంటూ వివరించింది అచ్చెమ్మ.

అంతా విన్న సూర్యకుమారి "ఏం పార్వతికి అంత మొండిపట్టుదల ఎందుకొచ్చింది?" అడిగింది పెంటమ్మ కూతుర్ని ఉద్దేశించి.

"బంగారం నాటిగుంట. ఏటి పట్టుకుందో. బాగానే పనిసేసేది. నాలుగుపొద్దులాయి ఎవులెంత సెప్పినా ఆకలితో సత్తానుగాని పలికెల్లనని కూకుంది. ఏటయిందని ఎవులడిగినా ఏటీ సెప్పదు" అంది.

ఆ మాటతో పార్వతి విషయంలో ఏదో జరిగిందని, దాన్ని చెప్పుకోలేకే అలా ప్రాణాలకైనా తెగించిందని అర్థం చేసుకుంది సూర్యకుమారి. ఇక ఏమడిగినా అంతకంటే సమాచారం రాదని అచ్చెమ్మ వచ్చిన పనిచేసి ఆమెను పంపివేసింది సూర్యకుమారి.

★ ★ ★

అసలు తననంత తాను అతడ్ని నొక్కినొక్కి అడక్కపోయినా బాగుండేదోమో! ఈ క్షోభ తనకు లేకపోను అనుకుంది.

"మీరేటి సేస్తారు తల్లి? ఎవరి కర్మకెవులు కర్తలు? పల్లకొండమ్మా" ఆమె బాధని చూసి ఓదారుస్తున్నట్టన్నాడు సోములు.

అంత భయంకరమైన విషయం చెప్పి తనకి సంబంధం లేని విషయంలా ఓదారుస్తున్న అతడ్ని చూసి—

"సోములూ, ఎలా ఊరుకోమంటావ్?" అంది. ఆమె మాటలో అనేక భావాలు ఇమిడి ఉన్నాయి.

"ఏటి సేత్తారు తల్లీ. కడుపు చించుకుంటే కాల్లమీద పడతది. తండ్రి మారాజు. తల్లి బంగారుకొండ. మీలాంటి ఆలుమగలకి ఇలపింటి (ఇలాటి) కొడుకంటే ఎవులికైనా బాదుంటాది. కాని ఏటి సేత్తామమ్మా? అయినా మానాటి పేదొల్లల కడపు సేతబట్టుకుని బయపడినాక దేనికైనా సిద్ధపడాల. అది మీ తప్పు కాదమ్మా. మా కడుపులున్న ఆకలి తప్పు." అంటూ "ఎల్లొత్తానమ్మా" అంటూ వెళ్లిపోయాడు సోములు. సోములు అలా అన్న మాటలు తనని ఓదార్చడానికన్నాడో, ఎద్దేవా చేయడానికన్నాడో అర్థంకాలేదు సూర్యకుమారికి. ముఖ్యంగా అతడన్న ఆఖరి మాటలు ఆమెని మరింత బాధించాయి.

ఆమె బాధంతా ఒక్కటే. పెంటమ్మ ఆకలితో చచ్చిపోయింది. ఆమె కూతురు చావుకైనా సిద్ధపడిందిగాని పన్లోకెళ్లడానికి ఇష్టపడడం లేదని. ఎందుకలా జరిగిందన్నది ఆమె ఆవేదన. ఆ చావుకి, ఆ తెగింపుకి కారణం సాక్షాత్తు తన కొడుకని తెలిసిన క్షణాన ఆమె ఒక్కసారిగా నిలువెల్లా కంపించిపోయింది. తమ దగ్గర పనిచేసే లేబర్‌లో చాలామందికి ఆ విషయం తెలిసినా ఎవరూ చెప్పలేదు. అయినా మనసొప్పని ఆమె తన సానుభూతిని చాలామంది దగ్గరలాగే సోములు దగ్గరా చూపింది. ఆ విషయం విన్న సోములు ఏదో చెప్పాలని, చెప్పలేక దాస్తున్నవాడిలా సతమతమవుతూ కనిపించాడు. అది గ్రహించిన సూర్యకుమారి రెట్టించి మరీ అడిగింది. ఇక తప్పదన్నట్లు చెప్పాడు సోములు.

"పనిలోకి వచ్చే ఆడపిల్లల పట్ల తన కొడుకు సుధాకర్ ప్రవర్తన బాగులేదని, పయసులో ఉన్న ఆడపిల్లల్ని లొంగదీసుకోడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నాడని, అందులో భాగంగానే పార్వతిని లొంగదీసుకోవడానికి వేధించేవాడని, ఆ వేధింపులు భరించలేకే ఆమె పనిలోకి రావడం మానేసిందని చెప్పాడు.

కొడుకు చేసిన పని తండ్రికి తెలిస్తే అతడే మౌతాడోనని భయంగా ఉంది. అంతకంటే మిన్నగా ఇలాంటి దౌర్భగ్యపు కొడుకును కన్నందుకు బాధగా అనిపించింది.

ఎంతో ఆస్తి, ఐశ్వర్యం ఉన్న తమకి లేకలేక ఏకైక సంతానంగా పుట్టినందువల్ల గారాబం చేశారేగాని, ఆ గారాబం తమ సంతానాన్ని ఎందుకూ పనికిరానివాడిగా చేస్తుందనుకోలేదు. ఆ గారాబం వల్లే అతడు చదువు తలకెక్కించుకోలేదు. అతికష్టంమీద ఇంటర్మీడియట్ పూర్తిచేశాడు. ఇక అతడి ఒంటికి చదువు సరిపడదని నిశ్చయించుకున్న తండ్రి శ్రీరామ్ సుధాకర్‌ని చదువు మాన్పించేశాడు. తను చేస్తున్న కాంట్రాక్టులలో అసిస్టెంట్లుగా ఉన్న ఎందరో గుమస్తాల్లో తన కొడుకుని ఒకడిగా మార్చేశాడు. అలాగైనా కష్టం, సుఖం తెలిసి వస్తుందనే ఉద్దేశంతో. సుధాకర్‌కి అది నచ్చలేదు. అలాంటి గుమస్తాలమీద అజమాయిషీ చేయవలసిన తనని ఆ పనివాళ్లతో సమానంగా చూడడం అతడికి ఇష్టంలేదు. కానీ




## అడుగు

"పరీక్షలకి బాగా చదువుతున్నావా? అని నన్నడుగుతున్నావు దేనికి మమ్మీ' అన్నాడు వంశీ.

"మరెవరి నడుగమంటావురా?"

"నా క్లాస్‌మేట్ శేఖర్ నడుగు... ఎందుకంటే పరీక్షల్లో వాడి వెనకేగా కూర్చొని రాసేది!"

నంద్యాల
చందూవంశీ

## క్యారేజి

నీకింకా క్యారేజి రాలేదు. ఉపవాసమా?" అడిగాడు శ్రీను, శేఖర్‌ని.

"కాదు! మా ఆవిడ మీద నాకు కోపం వచ్చింది!" "మీ ఆవిడ మీద కోపంస వస్తే క్యారేజి రాకపోవడం మేమిటి?"

"మరి ఉదయాన్నే వంట చేసి రాలేదు. కదా?"

—చందూవంశీ



శ్రీరామ్‌ముందు నోరెత్తలేకపోయాడు.

మొదట్నుంచీ డిసిప్లిన్‌గా నడిచిన వ్యక్తి కాబట్టే శ్రీరామ్ నేడు ఈ రకమైన స్థితిలో ఉన్నాడు. లేకపోతే మామూలు వర్క్ ఇన్‌స్పెక్టర్‌గానే ఉండేవాడు.

ఆ ఉద్యోగం చేస్తూనే కాంట్రాక్టర్లతో ఉన్న పరిచయం వల్ల ఆ రంగంలోని మెలకువలు తెలుసుకున్నాడు. డబ్బును జాగ్రత్తగా ఖర్చు చేస్తూ కొంత మిగుల్చుకున్నాడు. అన్నింటినీ మించి అదృష్టం కలిసి రావడం వల్ల ఉద్యోగాన్ని వదలి కాంట్రాక్టులలోకి దిగాడు. అదృష్టం అందలమెక్కించింది. అనతి కాలంలోనే పెద్ద కాంట్రాక్టర్ల లిస్టులో చేరిపోయాడు. లక్షాధికారైనా కష్టపడి పైకి వచ్చిన వాడు కాబట్టి కష్టం, సుఖం ఎరిగినవాడు.

అలాండి శ్రీరామ్ కొడుకు సుధాకర్ గర్వంతో చేయరాని పనులు చేస్తున్నాడని ఆమెకి తెలిసింది. ధనం తెచ్చిన అహంకారం, వయసు తెచ్చిన అలజడులతో అతడి దగ్గర పనిచేసే ఆడవారిపై కన్ను వేయడం, వల వేయడంలాంటివి చేస్తున్నాడని తెలిసింది. ఒకరిద్దరు కన్నెపిల్లలతో రాసక్రీడలు సాగించాడని కూడా తెలిసింది. పెద్ద కాంట్రాక్టర్ కొడుకు కాబట్టి ఉన్న ఆ పని కాస్తా పోతే తమ బతుకు పోతుందనే భయంతో ఆ కన్నెలూ, కన్నవాళ్లూ ఆ విషయం బయటకు రానీయలేదని తెలిసింది. కానీ పార్వతి మాత్రం ఈ రకంగా చేయడంతో అన్ని విషయాలూ ఒక్కొక్కటిగా తెలిసాయి సూర్యకుమారికి. అప్పుడనుకుంది. "ఏకైక సంతానమని గారాబం చేసి పెద్ద తప్పు" చేశామేమోనని.

★ ★ ★

"ఏంటి మమ్మీ! ఆ లేబర్ మనుషులగురించి అంత ఫీల్‌అయిపోతావు. వాళ్ళసంగతి నీకు తెలియదు. రూపాయిస్తే చాలు ఏమగాడి దగ్గరకైనా వెళ్ళిపోతారు. వాళ్ళు కడుపే చూసుకుంటారుగాని మరేం చూసుకోరు. అలాటి లేబర్ పిల్లని పెళ్ళి చేసుకోమనడం ఏమంటవమ్మా సిల్లీ" అన్నకొడుకు మాటలు విని అందునా కన్నతల్లి దగ్గర అనకూడని మాటలన్న కొడుకు మాటలకి తలగిర్రున తిరిగింది సూర్యకుమారికి.

పార్వతిని అల్లరిపాలు చేసినందుకు ఆమె బతుకు సరిదిద్దడానికి ఆమెతో పెళ్ళే సరైన పరిష్కారమని తలచిన సూర్యకుమారి ఆ విషయాన్నే అడిగింది కొడుకుని. దానికతడిచ్చిన సమాధానం విన్న సూర్యకుమారి తేరుకున్నాక ఒక్కసారిగా ఆవేశం వచ్చింది ఆ ఆవేశంతోనే.

"ఒరేయ్! లేబర్ మనుషులు, లేబర్ మనుషులు అంటున్నావు కదా? వాళ్ళు పురుగులో పశువులో కాదురా మనలాటి మనుషులేరా! వాళ్ళకీ మనసుంటుందిరా. కాలం ఖర్మం కలిసిరాక కడుపు కింత గెంజి తాగడానికేరా వారి తాపత్రయమంతా. నీలాటి నీచులు వాళ్ళ పరిస్థితుల్ని ఆసరాగా తీసుకుని వాళ్ళని రాబందుల్లా పీకుతారు. ఆ బాధ పడలేక కడుపు జరగడానికి ఉన్న ఒక్క ఆధారమూ పోతే దొరకదన్న భయంతో ఎవరోమనసు చంపుకుని లొంగిపోతే అది నీ విజయం కాదురా వాళ్ళ ఖర్మ అంతేగాని "లేబర్‌గాళ్ళు" అని పదే పదే అనకు అంది ఆవేశంగా.

ఆ మాటకి తల బిరుసుగానే "ఏంటి మమ్మీ నువ్వు మరీ సెంటిమెంటల్‌గా ఫీలవుతావు? సర్లే అదెవర్తో పనిమానేసిందని అంత బాధపడిపోతున్నావు కదా? దానికే మన్యాయం జరిగి పోలేదులే వందో రెండువందలో పంపించెయ్. మళ్ళీ పనిలోకి వెళ్ళమను అయినా డబ్బులు రాబట్టుకోడం కోసం ఇదో నాటకం. లేబర్ బుద్ధి లేబర్ బుద్ధి" విసుక్కుంటూ అన్నకొడుకు మాటకి తట్టుకోలేకపోయింది అందుకే.

ఒరేయ్! డబ్బే మనిషికి ప్రధానం కాదు లేబర్ లేబర్ అని అన్ని సార్లంటున్నావే. నువ్వూ ఒకలేబర్ మనిషికొడుకువేరా! ఈనాడింత ధనగర్వంతో మాట్లాడుతున్న నువ్వు కూడా ఒకనాడురోజుకి నాలుగురూపాయల కూలికిపనికెళ్ళి ఎండలో వానలోమగ్గిపోతూ ఆడబ్బుతోనే తనూ తన మీద ఆధారపడ్డ వాళ్ళూ ఒకపూట గెంజితో కడుపు మంటచల్లార్చుకున్న ఒక లేబర్ దాని కొడుకువేరా! నీ తల్లి పేరేంటో తెలుసా? "సూరమ్మ" అంటూ ఆగింది.

ఆ మాటకి షాక్ తిన్న సుధాకర్ "ఏంటి మమ్మీ నువ్వనేది" అన్నాడు. తల్లి మాటలు అతడికి మింగుడు పడలేదు

అవును నువ్వు నిజంగా ఒక లేబర్ దాని కొడుకువే. అంటూ చెప్పడం మొదలెట్టింది సూర్యకుమారి (సూరమ్మ)

★ ★ ★

శ్రీరామ్ వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న సమయంలో సూరమ్మ మంచి వయసులో నిగనిగలాడుతూ ఉండేది. కడుపు జరక్క ఎండలో రోజుకినాలుగురూపాయల కూలికి పనిచేసే సూరమ్మని చూస్తే జాలివేసేది శ్రీరామ్‌కి. అంతకుమించి ఆమె అందమంటే పడి చచ్చేవాడు. అది కామంకాదు, మోహం కాదు ఆరాధన. ఆ విషయంగ్రహించిన సూరమ్మ కూడా శ్రీరామ్ మీద ప్రేమను పెంచుకుంది. కానీ పెద్దవాళ్ళ మీద అలాటి ఆశలుపెంకోవడం మంచిదికాదని అంతరాలు ఆలోచించిమధనపడేది.

క్రమంగా సూరమ్మ ఒక్కరోజు పనిలోకి



"ఒరేయ్! నేను చిన్నప్పుడు ఎంతక కష్టపడి పైకొచ్చానో తెలుసా? రైల్వేస్టేషన్‌లో వేరుసెనక్కాయలమ్ముకుని, రాత్రులు చదువుకుని ఇప్పుడు లక్షాధికారినయ్యాను!

"చాలా థ్యాంక్స్ డాడీ! నువ్వంత కష్టపడి లక్షలు సంపాదించబట్టే నేను ఈ మాత్రం జాలీగా ఉండగలుగుతున్నాను! లేకపోతే నీలాగ నేనూ సెనక్కాయలమ్ముకునేవాడిని!!"

## మందు

"డాక్టర్! వారం నుండి ఒకటే దగ్గు నా దగ్గు నేనే. వినలేక చస్తున్నాననుకోండి!" అన్నాడు శేఖర్.

"అయితే, ఇదిగో! ఇవి చెవిలో పెట్టుకోండి!"

"దగ్గు తగ్గుతుందా? సార్.

"దగ్గు తగ్గడం తెలీదు గాని మీకు వినే బాధ తప్పుతుంది!"

నంద్యాల
చందూవంశీ



రాకపోతే పిచ్చెక్కినట్టుండేది శ్రీరామ్‌కి. అలాటి సమయంలోనే వాళ్ళతో పనిచేసే తుమ్మ మొద్దు లాంటి మేస్త్రీ కన్ను సూరమ్మ మీదపడిందని తెలిసిందిశ్రీరామ్‌కి. ఆమెను లొంగదీసుకోడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినా ఆమె లొంగడం లేదని కూడా తెలిసింది. ఒకటి రెండుసార్లు అతడు బలవంతం చేయబోయినా తప్పించుకున్న వియం కూడా తెలిసింది.ఇన్ని విషయాలవు తెలిసిన శ్రీరామ్ ఆమెను ఆ బాధల్నుంచి తప్పించి తనదాన్నిగా చేసుకోవాలని నిశ్చయించుకున్నాడు. అదే విషయం ఆమెనడిగితే సిగ్గుపడుతూనే అంగీకారాన్ని తెలియజేసింది. శ్రీరామ్ తల్లిదండ్రులు అభ్యంతరం పెట్టారు. తోటి ఉద్యోగులు హేళన చేశారు.

అంతమోజుగా ఉంటే వాసన చూసి విడిచిపెట్టరా. ఆ లేబర్ వాళ్ళకి ఇది అలవాటే. పాతికో ఏభయ్యో ఇచ్చేస్తే సరి. అదే వాళ్ళ కిగొప్ప. రోజంతా కష్టపడి నాలుగురూపాయలు సంపాదించే వాళ్ళకి ఒక్కసారి అంతడబ్బు చూస్తే కిక్కురుమనరు. వాళ్ళు కడుపే చూసుకుంటారు. మరేదీ చూడరు. అసలు వాళ్ళకిలాటి విషయాలు తప్పుకాదు. పట్టింపులు అసలే ఉండవు. అలాటపుడు వేలకట్నాలు వదులుకుని ఆ లేబర్ దాన్ని ఇల్లాలుగా చేసుకోడమేంటి?" అన్నారు. ఎంతోమంది ఎన్నిరకాలుగా చెప్పినా ఖాతరు చేయలేదు శ్రీరామ్. ఆ విషయం సూరమ్మకీ తెలుసు. అన్నింటినీ అధిగమించి సూరమ్మని తనభార్యగా చేసుకున్నాడు శ్రీరామ్.

అయినా లోకం శ్రీరామ్‌ని హేళన చేయడం మానలేదు. చాలామంచి పేరు అని వ్యంగ్యంగా అన్నవారికోసం ఆమెనుసూర్యకుమారి గా పేరు మార్చాడు.

"లేబర్ వేషం" అన్నారని కట్టుబొట్టుతీరుమార్చాడు.

కోయిల పక్కన చేరినా కాకి భాషమారుతుందా? " అన్నవాళ్ళ నోళ్ళు మూయించడానికి ఆమె మాట తీరు మార్చాడు.

"చదువు రాని మొద్దు ఎంత బాగా మాట్లాడితే నేం?" అన్నమాట విని అతడు మెదట్నుంచీ ఆమెను చదివించాలనే ఆలోచనను తొందరలోనే కార్యరూపం లోపెట్టి ఆమెకు చదువు చెప్పి విద్యావంతురాల్ని చేశాడు. అంతేకాదు పరీక్షలకు పంపి సర్టిఫికెట్లు కూడా తెప్పించాడు. ఆసర్టిఫికెట్లు ఆమె చదువుకి సాక్ష్యం కోసమే కాని జీవనాధారానికి పునాదిగా ఏనాడూ వాడలేదు. ఆమెతో బాటు అతడి జీవితంలోనూ ఎంతో మార్పు వచ్చింది. హోదా పెరిగింది. ఐశ్వర్యం పెరిగింది. ఆమెకు నాజూకు తనం పెరిగింది. అతడి పలుకుబడి స్థాయి పెరిగింది. సైకిల్ నుంచి కారు వరకూ ద్దె ఇల్లు సొంత బంగళావరకూ కూరా అన్నం నుంచి కోరిన బోజనం వరకు పెరిగింది అతడిస్థాయి. అందుకే ఆమె అంటే అంత ఇష్టం. అతడుగానీ, ఆమెగానీ ఇంత పెద్ద స్థాయిలో ఉన్నా ఏనాడూ గత జీవితాన్ని మరచిపోలేదు.



"ఉదయం నుండి సాయంత్రం దాకా ఆఫీస్‌లో అలసిపోయి వస్తానా? రాత్రి నాకు నిద్ర ఉండదోయ్!?" అన్నాడు వంశీ శ్రీనుతో.

"అదేం పాపం? రాత్రి హాయిగా పడుకోవచ్చుగా?

"మా ఆవిడ రచయిత్రి! ఆవిడ పగలంతా పడుకుని, రాత్రులు నవలలు వ్రాస్తుంది! గంటకోసారి టీ పెట్టివ్వాలి మరి!"

★ ★ ★

"అయామ్ సారీమమ్మీ! నేను చేసింది ఎంత పొరబాటో అర్థం అయింది. నన్ను క్షమించమ్మా" అతడిగొంతు లో పశ్చాత్తాపం తొణికిసలాడుతోంది.

అమ్మకాదురా నిన్ను క్షమించవలసింది ఈ పార్వతి అన్న మాటలు వినిపించి అటుతిరిగారు తల్లీకొడుకులిద్దరూ. అక్కడ తండ్రి శ్రీరామ్ ఆపక్కనే పార్వతి నిలబడిఉన్నారు. ఇటు తిరిగిన సుధాకర్‌ని చూపిస్తూ శ్రీరామ్ పార్వతితో.

"చూశావా పార్వతీ! నా కొడుకు పశ్చాత్తాపపడడం నీకళ్ళారా చూశావు కదా! అంతేకాదు నిన్ను క్షమాపణ కూడా కోరుతాడు. ఇంక నీ పట్టుదల విడిచి వాడిని క్షమించమ్మా" అంటూ సుధాకర్‌వైపు తిరిగి "సుధాకర్! ఆ అమ్మాయిని క్షమించమని అడుగు". అన్నాడు సౌమ్యంగా.

ఆ మాటవిన్న పార్వతి బాబుగారు ఒద్దండి నా మొండితనంతో మిమ్మల్ని బాధపెట్టాను మొండిదాన్ని. దేవతల్లాంటి మీకు కష్టం కలిగించాను. మీరే నన్ను చెమించండి బాబూ" అంది.

"అలా కాదు మా వాడు చేసిన పని వల్ల నువ్వు తల్లిని పోగొట్టుకుని ఒంటరిదానివైనావు. ఆ పాపానికి ప్రాయశ్చిత్తంగా నీ జీవితానికొక మార్గం చూపించవలసిన బాధ్యత కూడా మాదే. అందుకే మావాడు చేసిన పనికి శిక్షగా నిన్ను పెళ్ళి చేసుకోవడమే మంచిదంటున్నాం మేము. అదైనా నీకిష్టమైతే నే సుమా! అన్నాడు శ్రీరామ్.

ఆ మాటవిన్న పార్వతి కళ్ళంటజలజలా కన్నీళ్ళు రాలాయి. మాటపెగలని దానిలో బొంగురుపోయిన గొంతుతో నా కంత పెద్దఆశలు లేవు బాబూ. పెద్దోళ్ళు మీరు మారాజులు. పెద్దమనసుతో అంత మాటన్నారు. కానీ మాకా అర్హత లేదు బాబూ. అంతలేసి ఆశలు వద్దు బాబూ. భగమంతుడి దయవల్ల నా బతుకు ఇలా గెల్లిపోనీండి బాబూ" అన్న పార్వతి మాటతో పూర్తిగా చలించిపోయిన సుధాకర్.

"నన్ను క్షమించు పార్వతీ మనుషులంతా ఒకటే అన్న విషయం మరిచిపోయిన పొరబాటుగా ప్రవర్తించాను అంటూ ఇంకేదో అనబోతున్న అతడిని అడ్డుకుంది పార్వతి.

"ఒద్దు బాబూ అంతలేసిమాటలొద్దు. మిమ్మల్ని బాధపెట్టిన దాన్ని చెమించండి. ఇక మీదట ఇలాటి పొరపాట్లు సెయ్యను" అంది.

మరి మేమడిగిన విషయం ప్రశ్నించింది సూర్యకుమారి.

సమాధానం చెప్పకుండా మౌనంగా ఉండిపోయింది పార్వతి.

★

"మీ ఆవిడ అన్నం తినటం మానేసిందని చెప్పావ్! ఎలా ఉంది? అని అడిగాడు శ్రీను, శేఖర్‌ని.

"భలే వాడివే? అన్నం తినటం మానిందన్నాను కాని, నన్ను తినటం మానలేదుగా!"

-చందూ వంశీ

